శ్రీ బసవ మానయ్య :- మంత్రిగారే చెప్పారు- రు 51 లు నుంచి రు 65 లు వరకు బస్తాధర పెరిగింది అని, అంటే రు 15 లు పెరిగినట్లు తేలుతున్నది కదా! నిజానికి రు 46, 48 లు మాత్రమే ఉండేది; రు 20 ల వరకు కూడా పెరిగింది. కాని వారిచ్చిన లెక్క ప్రకారమే రు 15 లు బస్తాకు పెరిగి నపుడు food policy పధకాలు విఫలమైనట్లే కదా! దుకాణాలు పెట్టామని అన్నారు కాని అవి కూడా మూసి వేస్తున్నట్లు పేపర్లలో చదివాను—

మిస్టర్ స్పీకర్ :- ధర తగ్గించాలంటారా ?

శ్రీ బసవ మానయ్య :- ధరలను అదుపులో పెడుతున్నాము; పెరగడం లేదు అంటున్నారు. రు 20 లు వరకు బియ్యపు బస్తాధర పెరిగినపుడు food policy పూర్తిగా విఫలమైనదని ప్రభుత్వం ఒప్పుకొంటుందా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఇక్కడ ఉన్న సత్యం అంత నగ్నంగా లేదు. ఇక్కడ మూడు ధరలున్నాయి, ఏప్రెలులోనే హైదరాబాదులో వున్న ధర మిగతాచోట్ల

లేదు. బసవమానయ్యగారు మెదక్ జిల్లా జోగిపేటను గురించి అనుకుంటున్నారేమో. (ఎ) లోనే హైదరాబాదులో రు 57 = 29 లు జోగిపేటలో రు 51 = 36 లు ధరవుంది; 'No' అని సమాధానం చెప్పాను, అంటే రెండు మూడు ధరలున్నాయని అర్థం. మానాలు గడుస్తుంటే ధరలు పెరుగుతూంటాయి. కొన్ని సమయాలలో వ్యాపారస్థుల దడబిడ కూడా ఉంటుంది. గౌరవసభ్యులు వ్యాపారస్థులు సక్రమంగా నడవాలని ప్రచారం చేస్తే ఉపయోగం ఉంటుందేమో!

మిస్టర్ స్పీకర్ :- వారిమాట ఎవరూ వినరు

శ్రీ బసవ మానయ్య :- ప్రభుత్వ ఆహారవిధానం మీద ఆలోచిస్తున్నాము. రు 50 లు ఉన్నచోట రు 65 లు అయినది. హైదరాబాదులో రు 57 లుంటే రు 70 లు అయినది. జోగిపేటలో రు 48 లుంటే రు 68 లు అయినది. బస్తాకు రు 20 లు వరకు పెరిగాయి. ప్రజలచే ఎన్నుకోబడిన బాధ్యతాయుత ప్రభుత్వమైనపుడు - ప్రభుత్వం ఏమి చేస్తుంది! సభ్యులు చేయాలంటే ఇది నాప్రభుత్వమా, అధ్యక్షా:

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్నకు అవకాశం ఇస్తే అరగంట చెబుతారు. ఆయనకు సంతోషమది.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి :- ఇపుడు ఎంత ధరఉందో సెలవిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఇప్పటి ధరలు off hand గా చెప్పడం కష్టం. నిజామాబాదులో ఇండియా ప్రభుత్వం డిక్లేరు చేసిన ధరకు దగ్గర దగ్గరగా ఉన్నట్లు వింటున్నాను. హైదరాబాదులో పాతబియ్యం, వరంగల్ సంభావునే తినాలంటే రు 75 లు వరకు ఉన్నట్లున్నది. క్రొత్తబియ్యం ధర తగ్గింది. క్రొత్తబియ్యం ఆరోగ్యానికి మంచివి కావనుకుని పాతబియ్యమే తినాలనేవారు కొంచెం హెచ్చు ధర పెట్టడానికి సిద్ధంగానే ఉంటారు.

శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్) :- ఇప్పుడే శ్రీ బసవ మానయ్యగారు మహబూబ్‌నగర్‌లో బియ్యంధర 20 రూపాయలు పెరిగినదని చెప్పారు. పాత బియ్యం ఎక్కడా దొరకక ధరఎక్కువగా ఉండవచ్చు, కాని క్రొత్తబియ్యం ధర తగ్గింది. అందువల్ల రైతులకు ప్రభుత్వము తరపున ఏదైనా guarantee యివ్వమని అడుగుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- మామూలుగా ధరలు పెరిగినప్పుడు అందరు మాటలాడుతారుగాని ధరలు తగ్గినప్పుడు మాటలాడడం ఉండరు. ఈ విషయాలన్నీ కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వము సమీక్ష చేస్తున్నది.

శ్రీ బసవ మానయ్య :- ధరతగ్గినప్పుడు ఎప్పుడూ అడగరన్నారు. నిరుటు డిసెంబరులో పాతకొల్లు బస్తా 48 రూపాయలున్నవి. ఈ ఏడు 53 రూపాయి లైనవి. అయిదు రూపాయలు ఎక్కువ అయినవి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- రైతులుకొనే వస్తువుల ధరలు నిరుటికి యిప్పటికి పెరిగినవి. ఆ difference ఎక్కువగా ఉంటే బాగుండదు. దానిని బట్టే రైతు

అమ్మే ధాన్యంధర ఉంటుంది. ఈవిధముగా Economics, Statistics మున్నగు శాస్త్రములున్నవి.

శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ (అలంపూర్) :- మహబూబ్‌నగర్ జిల్లాలో నిరుడు పంటలు దెబ్బతిన్నాయి. అందువేత రైతులకు సదుపాయము చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- లేదు. పశ్చిమగోదావరి తూర్పుగోదావరి జిల్లాలో 70—80 వేల ఎకరాలలో విత్తనాలకు గింజలు కూడా రానంత నష్టపడ్డాయి పంటలు. అక్కడ flood control మొదలగు విషయాలను గురించి ప్రభుత్వము యోచిస్తున్నది.

శ్రీ పి. గోపాలరెడ్డి (తిరుత్తని-జనరల్) :- Crop Insurance Scheme అమలు జరుపడానికి ఏమిచేశారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ముఖ్యమంత్రిగారు కూడా Crop Insurance గురించి అప్పుడప్పుడు నన్ను హెచ్చరిస్తూనే ఉన్నారు. ఢిల్లీకి వ్రాశాము. Experts కి వ్రాశాము. అది సులభమైన పనికాదు. పంటలకు పశువులకు సంబంధించినది complicated problem. వాటిని బాగుచేయాలనె ఉద్దేశ్యము ప్రభుత్వానికున్నది.

*Removal of ban on the transport of wheat Ravva, Sajja, etc.*

744—

*1073 Q. *Sri S. Kasi Reddy*: Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether any communication was received from the Centre regarding the removal of ban on the transport of wheat Ravva, Sajja (Pewicillata spicata) and Maize flour (maida);

(b) if so, when; and

(c) the reasons therefor?

*Sri P. Thimma Reddy*: (a) and (b): Yes, Sir. A communication was received from the Government of India on the 28th May, 1959 removing the ban on the transport of wheat ravva, sajja and maida from the Northern wheat zones to States in Southern Zone and from Madhya Pradesh and Bombay to Rajasthan.

(c) The ban appears to have been removed with a view to dispose of the accumulated stocks with the mills in the North and Bombay.

శ్రీ ఎస్. కాశిరెడ్డి :- తెలుగులో చెప్పించండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి - గోదుమరవ్వ, నొప్పి ఉత్తర హిందూస్థానము నుండి దక్షిణ హిందూస్థానమునకు తెచ్చుకోడానికి గల అభ్యంతరమును తీసివేసినారు.

### *Aid to the Aided Night School, Madshatpalli.*

745—

*279 Q. *Sri Baswa Manaiah* : Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the ryots of Madshatpalli, Andole taluk, Medak district, sent an application to the hon Minister for Education on 3rd March, 1959 for aid to the Aided Night School; and

(b) the nature of aid given by the Government?

*The Minister for Education* ( *Sri S. B. P. Pattabhi Rama Rao)* : (a) No, Sir

(b) Does not arise.

శ్రీ బసవ మానయ్య :- అధ్యక్షా ప్రజలకు విద్యగరపాలని పంచవర్ష ప్రణాళికలను వేసుకొని గ్రామగ్రామాన పాఠశాలలు పెడుతున్నారు. నేను మంత్రిగారికి peon ద్వారం దరఖాస్తు పంపించినాను. అయినప్పటికీ "No" అంటున్నారు. అక్కడ రాత్రి పాఠశాల అవసరం. దానిగురించి విచారణ చేస్తారా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు :- అది వేరే ప్రశ్న. అందలేదంటే అందలేదనే విషయమే.

శ్రీ బసవ మానయ్య - అధ్యక్షా, స్వయముగా ఇచ్చిన కాగితాలు -

మిస్టర్ స్పీకర్ :- మీరు స్వయముగా ఇచ్చారా ?

శ్రీ బసవ మానయ్య :- స్వయముగా ఇచ్చాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు :- లేదండి. నాదగ్గరకు రాలేదు.

### *Aided Elementary Schools in Mahboobnagar District.*

746—

*367 Q. *Sri Banappa Gandhi (Mokthal-General)* : Will the hon. Minister for Education be pleased to state :

(a) the talukwise number of Aided Elementary Schools in Mahaboobnagar district;

(b) the total amount of aid given to these schools by the Government;

(c) whether the Government propose to take over these schools; and

(d) if so, when they will be taken?

*Sri S. B. P. Pattabhi Rama Rao*: (a) The following are the Aided Elementary Schools :—

1. National Primary School, Kollapur, Kollapur taluk.
2. St. Gaetan's Primary School, Brahmanapally, Kalvakurthy taluk.
3. Ravindra Patshala, Gadwal, Gadwal taluk.
4. Vedic Patshala, Narayanpet, Makthal taluk.
5. Gandhi Memorial Primary School, Kondangal taluk.

(b) The total amount of aid is Rs. 8,929/- per annum and Rs. 1,140/- towards ad-hoc increase in pay.

(c) No.

(d) Does not arise.

*Ad-hoc Allowance to School Teachers in Andhra.*

747—

*772 Q. *Sri Vavilala Gopalakrishnayya*: Will the hon. Minister for Education be pleased to state:

whether it is a fact that the **Ad-hoc** allowance of Rs 5 given to teachers of schools in Andhra is discontinued since April, 1959 without any alternative allowance?

*Sri S. B. P. Pattabhi Rama Rao* : The answer is in the negative, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- వాళ్ళకు ఇవ్వడం లేదు. **Discontinue** చేశారని అంటున్నారు, **Draw** చేయడానికి **reject** చేశారు. దానిని గురించి **information** కనుక్కుంటారా ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు :- వారి ప్రశ్న **vague** గా ఉంది. ప్రత్యేక మైనవి మాదృష్టికి తెస్తే పరిశీలన చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- గుంటూరు జిల్లాలో 5 రు పాయలు **Ad-hoc allowance** యిస్తామని చెప్పి యివ్వలేదు. దానిగురించి ఆలోచిస్తారా?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు :- **specific instances** మాదృష్టికి తెస్తే **G. O.** చూసి సరిచేయుడానికి వీలవుతుంది.

*Revival of Higher Grade Training Course for Teachers*

748—

*827 Q. *Sri P. Anthony Reddy* (*Anantapur*) : Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Government decided to revive the course of Higher Grade Training for teachers; and

(b) if so, the reasons therefor?

*Sri S. B. P. Pattabhi Rama Rao*: (a) The answer is in the affirmative.

(b) To meet the demand for more trained teachers, both in Andhra and Telangana areas.

*Sri P. Anthony Reddy*: Mr. Speaker, Sir, there is lot of unemployment among the S.S.L.C. candidates. Will it not be useful if only second-grade teachers are encouraged and higher grade teachers are rather discouraged?

*Sri S. B. P. Pattabhi Rama Rao*: It will be really good, but the point is we want more teachers to meet the demands of the Third Plan; particularly, for compulsory primary education, we want more teachers. It is impossible to manage at the rate in which we are able to train and we will not be able to meet the demands of the teachers for manning posts in the Third Plan. Particularly in Telangana area, there are not enough women teachers coming forward with higher qualifications and even in Andhra we find it difficult to manage. So, we have allowed this higher secondary training to the extent possible.

*Sri P. Anthony Reddy* : Sir, in view of the fact that higher elementary schools are being abolished, step by step, will it not be difficult for the Government in due course to get candidates for higher grade training schools?

*Sri S. B. P. Pattabhi Rama Rao* : I agree, Sir, but probably we will be able to get people of standard equal to third form.

శ్రీ పి గున్నయ్య (పాతపట్నం-రిజర్వుడు) :. ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. తెలుగులో చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ - అంతా అయిపోయింది. It is too late.

శ్రీ బి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) :- మంత్రిగారు కలపిస్తూ టీచర్లు చాలనందువల్ల హాయ్యరుగ్రేడును పెట్టామన్నారు. కాని సెకెండరీగ్రేడు టీచర్సు అనేకమంది ఉద్యోగాలు గాక ఎంప్లాయిమెంటు ఎక్సేచేంజిలో రిజిస్ట్రేషను చేయించుకున్నారు. వారికి ఉద్యోగం యిచ్చే విషయం ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు :- సాధ్యమైనంత వరకు, ఖాళీ ఉన్నంతవరకు భర్తీ చేస్తూనే ఉన్నాము. కాని ప్రత్యేకంగా conduct సరిగా లేకపోతే, పరీక్ష ప్యాసయినంత మాత్రాన ఉద్యోగాలు రావు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి :- మంత్రిగారు ఏ ఉద్దేశ్యముతో మాట్లాడారో తెలియదు. కాని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలలో వందల కొలది అభ్యర్థులు నమోదు చేయించుకున్నారు. అందుచేత వారికి ఉద్యోగాలు యిప్పించే విషయం పునరాలోచన చేస్తారా ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు :- పునరాలోచన ప్రశ్నే లేదు. డిమాండును బట్టి సప్లయి ఉంటుంది. సప్లయిని బట్టి డిమాండు ఉంటుంది. కావలసినంత మందిని తీసుకుంటున్నాము.

శ్రీ ఎన్. శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం-రిజర్వుడు) :- అధ్యక్షా, హయ్యరు గ్రేడు ట్రెయినింగు కావాలని శాసన సభ్యులు కోరినమీదట వారు దయార్ద్ర హృదయముతో యీ నిర్ణయమును తీసుకున్నారు. అందుచేత ఏ pressure కు లొంగకుండా పల్లెల పరిస్థితిని గమనించి హైస్కూల్సు దూరంగా ఉన్నచోట్ల హయ్యరు ఎలిమెంటరీ స్కూల్సు పెట్టించి యిది పునరుద్ధరించే విషయం ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు :- అదే కదా మనవి చేశాను.

### *Gandhi Harijan Colony in Atmakur*

749—

*1021 Q. *Sri S. V. K. Prasad [Put by Sri D. Narasayya (Huzurnagar)]:* Will the hon. Minister for Education be pleased to state :

the number of houses constructed by the Government in the Gandhi Harijan Colony in Atmakur, Warangal taluk and district?

*Sri S. B. P. Pattabhi Rama Rao:* Hutting material worth Rs. 4,550 has been supplied for the construction of 40 houses of Harijans during 1957-58.

### *Salarries to Teachers in Aided Schools in Nellore and Visakhapatnam Districts*

750—

*1036 Q. *Sri G. Nageswara Rao [Put by Sri B. Sankarayya) (Buchireddipalem-Reserved)]* : Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Government propose to pay the salaries directly to teachers in aided schools not taken over by the Government in Nellore and Visakhapatnam districts; and

(b) whether the Government also propose to take over the authority to transfer and appoint the teachers in the said schools?

*Sri S. B. P Pattabhi Rama Rao* : (a) No.

(b) No.

*Authority over Teachers in Aided Elementary Schools*

751—

*-221 Q. *Sri J. T. Fernandez Anglo—Indian Nominated* : Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there is any Government order that District Educational Officer was the authority to employ and dismiss teachers in Aided Elementary Schools ;

(b) does the said order apply to the place of Rajahmundry in East Godavari district only, as a pilot project ;

(c) is the Government aware that the Special District Educational Officers in Kurnool and Krishna are enforcing the said order ; and

(d) will the Government propose withdrawing the said order from being implemented in the schools run by minorities?

*Sri S. B. P. Pattabhi Rama Rao:* (a) Yes.

(b) Yes.

(c) Not implemented in Kurnool and Krishna districts.

(d) No.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- కర్నూలు, కృష్ణా జిల్లాలలో ఈ స్కీము అమలుజరగలేదని మంత్రిగారు తెల్పారు. ఎందువల్ల జరగలేదు ?

(శ్రీ) ఎస్. బి. పి. పట్టాభిరామారావు :- ఒక్క రాజమండ్రిలోనే experiment చేస్తున్నాము. అక్కడ success అయితే తరువాత ఇతర జిల్లాలలో ప్రయత్నిస్తాము.

(శ్రీ) పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- 'C' కి మంత్రిగారు సమాధానం చెబుతూ కర్నూలు, కృష్ణా జిల్లాలలో ఈ స్కీము అమలు జరుగలేదని చెప్పారు. ఎందువల్ల కాలేదనే మా ప్రశ్న.

మిస్టర్ స్పీకర్ :- ముందు రాజమండ్రిలో అమలు జరిగిన పిదప మిగిలిన వాటి విషయం ఆలోచిస్తామని మంత్రిగారు తెల్పారు కదా !

*Marketing Society at Sakhenetipalli*

752—

*1381 Q. *Sri A. Venkatarama Raju (Razole-General)* : Will the hon. Minister for Co-operation and Housing be pleased to state :

(a) whether the Marketing Society at Sakhenetipalli, Razole taluk, East Godavari district, is functioning;

(b) if so, the amount of share capital;

(c) the particulars of goods in which business is being carried on by the society; and

(d) the amount of gain or loss to the said society?

*The Minister for Cooperation (Sri Mehdi Nawaz Jung):* (a) No, Sir. The society was liquidated in April, 1956.

(b), (c) & (d) : Do not arise.

*Taluk Agricultural Co-operative Association, Palvancha*

753—

*1498 Q. *Sri K. Sudarshan Rao (Palvancha)* : Will the hon. Minister for Co-operation and Housing be pleased to state:

(a) whether the Taluka Agricultural Co-operative Association of Palvancha, Khammam district, is functioning;

(b) if not, the reasons therefor; and

(c) the steps taken by the Government to make it function?

*Sri Mehdi Nawaz Jung* : (a) Yes, Sir.

(b) & (c) : Do not arise.

*Supply of Rice to the Prisoners*

754—

*1432 Q. *Sri Vavilala Gopalakrishnayya:* Will the hon. Minister for Law be pleased to state:

(a) what kind of rice, i.e., raw or boiled is supplied to the prisoners in Rajahmundry, Visakhapatnam and Nellore Jails; and

(b) if boiled rice is given, whether it will be changed to raw rice?

*The Minister for Law (Sri G Venkata Reddi Naidu) :* (a) In the Jails at Visakhapatnam and Nellore, raw rice is suppplied to prisoners and in the Central Jail, Rajahmundry, boiled rice was being given.

(b) The Government have since issued orders in G.O. Ms. No. 2256, Home, dated 5-10-1959, for the issue of raw

rice to the prisoners in the Central Jail, Rajahmundry, in lieu of boiled rice.

*Village Industries Training Centre at Pattancheru*

755—

*1226 Q. *Sri P. Gunnaiah (Pathapatnam – Reserved)* : Will the hon. Minister for Finance and Planning be pleased to state:

(a) the number of persons being given training as weavers, carpenters and potters, etc., in the Village Industries Training Centre at the Community Development Block, Pattancheru, Medak district;

(b) the amount of stipend being given to each trainee;

(c) the number of trainees who had passed during the period from 1957 to March, 1959; and

(d) whether there were fresh admissions in 1959 for training?

*The Minister for Finance and Planning (Sri K. Brahmananda Reddy)* : (a) It is presumed that the question relates to Rural Arts, Crafts and Industries Training Centre, started in the Pattancheru Block under the Community Development Programme. If so, it is clarified that the Centre provides training facilities, in batches, in the following five trades only, namely weaving, carpentry, tanning, leather goods manufacture and blacksmithy, but not in pottery manufacture. The training period, for all the five trades, is of 11 months' duration, and 6 trainees per trade (i.e., 30 trainees in all) are being trained, in each course.

(b) Rs. 20 per trainee per month.

(c) 159 as per details given below:

| | |
|---|---|
| In weaving ... ... | 91 |
| In carpentry ... ... | 12 |
| In tanning ... ... | 21 |
| In leather-goods manufacture ... | 25 |
| In blacksmithy ... ... | 10 |
| | 159 |

(d) Yes.

(a) (b) (c) ఈ ప్రశ్న పట్టంచేరి బ్లాకులో సమాజ వికాస ప్రోగ్రాముకు సంబంధించినదని అనుకొంటున్నాము. ఈ సెంటర్‌లో బాచెస్‌గా ట్రైనింగ్ ఇస్తారు. నేతలో, వడ్రంగములో, tanning లో, చర్మపరిశ్రమలో, కమ్మరములో, ట్రైనింగ్ ఇస్తారు. ఈ ట్రైనింగ్ కాలము 11 నెలలలో వీరికి నెలకు 20 రూపాయల చొప్పున ఇస్తారు. ఈ విధంగా ట్రైనింగ్ అయినవారు మొత్తం 159. నేతలో 91 మంది, వడ్రంగములో 12 మంది, tanning లో 21 మంది, చర్మవస్తువులు తయారుచేయు పనిలో 25, కమ్మరములో 10 మంది గలరు.

(d) అవును.

శ్రీ పి. గున్నయ్య :- ట్రైనింగ్ అయినవారికి ప్రభుత్వం పని కల్పిస్తుందా ? లేక వారు స్వయంకృషిలోనే బ్రతకవలసి ఉంటుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ట్రైనింగ్ అయిన తరువాత వారు ఇండస్ట్రియల్ కోపరేటివ్ సొసైటీలను పెట్టుకొంటారు. రామనగర్ మల్టిపర్పస్ ఇండస్ట్రియల్ కోపరేటివ్ సొసైటి, పట్టంచెరి టానర్స్ ఇండస్ట్రియల్ కోపరేటివ్ సొసైటి, పాంగర్ వర్కర్స్ ఇండస్ట్రియల్ కోపరేటివ్ సొసైటి, పంచదయాసంగ్ కార్పెంటర్స్ యండ్ బ్లాక్‌స్మిత్స్ ఇండస్ట్రియల్ సొసైటి ఈ విధంగా కొందరు పెట్టుకొన్నారు. ఆలా పెట్టుకొన్న సొసైటీలకు ప్రభుత్వం కొంత loans గానూ, కొంత grants గానూ ఇస్తుంది. ఈ పైనాల్గు సంఘాలకు 90,700 రూపాయలు కొంత loan గాను, కొంత గ్రాంటు గానూ ఇస్తారు.

శ్రీ పి. గున్నయ్య :- ట్రైనింగ్ అయిన వారిలో హరిజనులు ఎంతమంది చెప్పగలరా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- నావద్ద information లేదు కాని tanning లోను leather goods manufacture లోను అంతా వారేనని అనుకోవచ్చునేమో బహుశా.

శ్రీ పి. గున్నయ్య :- 1959 వరకు ట్రైనింగ్ అయినవారి సంఖ్య తెల్పారు ఆ తరువాత ఎంతమందికి ఇస్తున్నారో తెల్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- Information లేదు. 59 లో కూడ కొత్త admissions వున్నాయా అని ప్రశ్నిస్తే ఉన్నాయని సమాధానం చెప్పాను.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు):- ఈ training centres ఆంధ్రదేశములో ఎక్కడెక్కడ వున్నాయి ? ఎన్నివున్నాయి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- చాలా బ్లాకులలో వున్నాయనుకొంటున్నాను. వేరేప్రశ్న వేస్తే ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయో చెప్పగలను.

శ్రీ షేక్ మౌలాసాహెబ్ :- ఈ పనులు చేసేవారు పనులులేక చాలా అవస్థ పడుతున్నారు. అందుచేత పరదేశాల నుండి తెప్పించుకొనే ఎనామిల్ colour మొదలైన వాటిని తయారయ్యేటట్లుగా వాటిల్లో training ఇప్పిస్తే బాగుంటుందేమో పరిశీలిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:- ఇవి కమ్యూనిటి డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ క్రింద జరిగేవి మిగిలినవి small scale industries క్రింద వస్తాయి. వాటిని కూడ ప్రోత్సహిస్తారా ? వాటికి ప్రత్యేకంగా industries పెడుతున్నారా అని industries మంత్రిగారిని అడిగితే తెలుస్తుంది.

శ్రీ జి సూర్యనారాయణ:- విద్యార్థులకు ఇచ్చే రు 20 ల స్టైఫండ్ చాలదు కనుక దానిని పెంచే ఆలోచన ప్రభుత్వానికి వుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- లేదు.

## *Sales Tax*

756—

*1596 Q. *Srimati T Lakshmikantamma [Put by Srimati Y. Seeta Kumari (Banswada)]*: Will the hon. Minister for Finance and Planning be pleased to state:

(a) the number and categories of staff employed for checking evasion of sales tax in the State;

(b) the number of cases of evasion detected during 1956-57, 1957-58 and 1958-59;

(c) the amount of additional tax realised in the three years as a result of detection of cases of evasion; and

(d) the additional expenditure incurred on the average every year for the employment of the special staff for evasions?

*Sri K. Brahmananda Reddy*: (a):

6 Commercial Tax Officers,
1 Deputy Commercial Tax Officer,
48 Assistant Commercial Tax Officers,
47 Upper Division Inspectors,
102 Lower Division Inspectors,
6 Upper Division Clerks,
41 Lower Division Clerks,
5 Typists,
4 Jeep Drivers.
1 Attender, and
194 Peons.

| | | | | | |
|---|---|---|---|---|---|
| (b) | 1956-57 | ... | ... | ... | 1,881 |
| | 1957-58 | ... | .. | ... | 3,094 |
| | 1958-59 | ... | ... | .. | 2,136 |

(c) Rs. 32,46,323/-.

(d) Rs. 4,24,268/-.

శ్రీ బసవ మానయ్య :- జహీరాబాద్ ప్రాంతంలో 4 మాసాల క్రిందట 1200 బస్తాల బియ్యమును పట్టుకొన్నారు. వారు tax కట్టారా ? ఆ tax ప్రభుత్వానికి అందిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- గౌరవసభ్యులు ఎంతమంది ఆఫీసర్లను పెట్టారు ? ఎంత డబ్బు వసూలైనది మొదలైన ప్రశ్నలు వేయాలి,గాని జహీరాబాద్ లో ఏమిజరిగింది ? నారాయణపేటలో ఏమిజరిగింది అని అడిగితే సమాధానం చెప్పటం కష్టం.

శ్రీ బసవ మానయ్య :- 1200 బస్తాలను వదిలివేశారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- వదిలివేశారో లేదో, పట్టుకొన్నారో లేదో, సొమ్ము వసూలు చేశారో లేదో ప్రత్యేక ప్రశ్న వేస్తే సమాధానం వస్తుందికదా !

### *Check Post to Prevent Evasion of Sales Tax*

757—

*1626 Q. *Sri L. Lakshmana Doss (Pathapatnam-General)* : Will the hon. Minister for Finance and Planning be pleased to state :

(a) whether the Government is aware that the Check Posts introduced to prevent evasion of sales tax have become source or personal income to the Department people and as such will the Government consider to examine the present system and consider to modify the rules to prevent evasion ; and

(b) will the Government consider to introduce Sales Tax on the husk of rice and groundnut mills which is mostly used as fuel and has become a good revenue to millers?

*Sri K. Brahmananda Reddy* : (a) The Government are not aware of such cases.

(b) The sales of paddy and groundnut husk are already liable to sales tax at the rate of 2 naye paise per rupee of turnover.

### *Financial Assistance from Life Insurance Corporation*

758—

*1607 Q. *Srimati T. Lakshmikantamma* : Will the hon. Minister for Finance and Planning be pleased to state :

(a) whether the State Government has been getting financial assistance from the Life Insurance Corporation of

India by way of loan or in any other form for schemes relating to Andhra Pradesh in the Second Five-Year Plan;

(b) if so, whether the details relating to such assistance will be furnished; and

(c) whether the Government is aware that Life Insurance Corporation is assisting certain housing projects; and if so, whether attempts would be made to secure assistance for this State?

*Sri K. Brahmananda Reddy* : (a) No.

(b) Does not arise.

(c) Yes. In 1958-59 a loan of Rs. 29 lakhs for financing the Middle Income Group Housing Scheme and a loan of Rs. 10 lakhs for financing Rental Housing Scheme have been obtained from the Life Insurance Corporation of India.

The Government of India have been approached for a loan of Rs. 75 lakhs for Middle Income Group Housing Scheme and for a loan of Rs. 45 lakhs for Rental Housing Scheme during the current financial year. The Government of India have allotted a sum of Rs. 18.75 lakhs and Rs. 15 lakhs under the Middle Income Group Housing Scheme and Rental Housing Scheme respectively, during the current financial year.

### *Compulsory Yetti from the Harijans*

759—

*1143 Q. *Sri P. Mahendranath* : Will the hon. Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the compulsory "yetti" (forced labour) is being extracted from the Harijans by the Police Officers in Telangana region; and

(b) if so, the action to be taken by the Government against such Officers?

*The Minister for Home (Sri M. Narasinga Rao)*: (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ మహేంద్రనాథ్ :- మంత్రిగారి దృష్టికి ఈ విషయం రాకపోవచ్చు. కాని గ్రామాలలో బలూతీ ఈనాంలు ఉన్నాయనే నెపంతో నిర్బంధంగా వెట్టి తీసుకోవటం జరుగుతోంది. ఆంధ్రలో మాదిరిగా ఇక్కడ Inams Abolition Act విస్తరింపచేసి ఈనాంగలవారి పేర పట్టా చేసి ఈ వ్యవహారం పోయేటట్లు చేస్తారా?

శ్రీ యమ్. నరసింగరావు - ఆ ప్రశ్న రెవెన్యూమంత్రిగారిని అడగాలి. ఇక 'వెట్టి' అనేది తీసికోకూడదని orders వున్నాయి. పోలీసువారు వెట్టి తీసికోవటంలేదు. ఎక్కడైన తీసుకొంటూంటే ప్రభుత్వ దృష్టికితెస్తే వారికి శిక్షవేయబడుతుంది.

శ్రీ మహేంద్రనాథ్ :- మంత్రిగారి దృష్టికితెస్తే ఏమిశిక్షవేస్తారు ?

శ్రీ యమ్. నరసింగరావు :- వస్తే చూస్తాము.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :- వెట్టి తీసుకోవటంలేదని మంత్రిగారు చెప్పారు కాని అమీనుగారికి హరిజనులు కట్టెలు తీసుకపోవటం, చాకళ్ళు నీళ్ళు తేవటం జరుగుతోంది. ఉదాహరణ కావాలంటె రామన్నపేట తాలుకాలో మల్యాపురం, మోతుకూరు Police Stationsలో ఇలా జరుగుతోంది. అక్కడ పరిశీలన చేయిస్తారా ?

శ్రీ యం. నరసింగరావు :- Specific cases మాదృష్టికితెస్తే ప్రభుత్వ చర్య తీసికొంటుందని మనవి చేశాను. 1957లో ఒక case మా దృష్టికి వస్తే ఆ Sub-Inspectorకు ఇంక్రిమెంట్ ఆపివేశాము.

శ్రీ ఎస్. పెద్దన్న :- వెట్టి తీసుకోవటంలేదని మంత్రిగారు చెప్పుతున్నారు కాని పంచాయితి బోర్డు సమావేశాలు జరుగుతున్న సమయంలో పోలీసు అధికారులు వచ్చి కోళ్ళు తీసుకురమ్మని బలవంతం చేయటం, రాత్రిలు అక్కడే పడుకోమనటం కట్టెలు తెమ్మనటం ఈ విధంగా పనులు చేయించుకొంటున్నారు. పేదవారు రిపోర్టుయిస్తే తమను ఏమిచేస్తారో అనే భయంతో ఏమీ మాట్లాడలేకుండా వున్నారు. మంత్రిగారు స్వయంగా enquiry చేస్తే.....

మిస్టర్ స్పీకర్:- జనరల్ లేదు అని మంత్రిగారు చెప్పారు. వెట్టి చేయించుకోకూడదు అని ఉత్తర్వులు ఉన్నాయనిచెప్పారు. ఏమైనావుంటే మీరు వ్రాస్తే వారు enquiry చేయిస్తారు.

## *Toy, Ivory and Carpet Industries*

760—

*1234 *Q. Sri P. Gunnaiah*: Will the hon. Minister for Endowments and Industries be pleased to state:

the number and names of places in the State where industries in respect of toy making, making of ivory articles and carpets are located in each district, talukwise?

*The Minister for Endowments and Small Scale Industries (Sri A. Bhagavantha Rao)* : **Toy Industry:** This industry exists in Nirmal, Adilabad district, Tiruchanur, Chittoor district, Kondapalli, Krishna district, and Etikoppaka, Visakhapatnam district.

**Ivory:** This industry exists at Secunderabad and Visakhapatnam.

**Carpets:** This industry exists at Warangal and Eluru.

ఈ బొమ్మల పరిశ్రమ అదిలాబాదు జిల్లాలో నిర్మల్ అనే గ్రామంలో, చిత్తూరు జిల్లాలో తిరుచానూర్ అనే గ్రామంలో, కృష్ణజిల్లాలో కొండపల్లి అనే గ్రామంలో, విశాఖపట్టణం జిల్లాలో ఏటికొప్పాక అనే గ్రామంలోను కలదు. దంతపు పరిశ్రమ సికింద్రాబాదులోను విశాఖపట్టణములోను కలదు.

కార్పెట్ల పరిశ్రమ వరంగల్లులోను, ఏలూరులోను ఉన్నవి.

శ్రీ పి. గున్నయ్య :- ఈ పరిశ్రమ క్రింద పనిచేస్తున్నవారి సంఖ్య ఎంత ?

శ్రీ ఎ. భగవంతరావు :- వాటిలో ఒక్కటి మినహాయిస్తే తక్కినవన్నీ కోపరేటివ్ సొసైటీలే.

—:oOo:—

Issued on 29-7 1960.

Volume XI
No. 5.

18th December, 1959
(Friday)

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

PRADESH LEGISLATURE
6 SEP 1960
HYDERABAD.

### PART I — QUESTIONS AND ANSWERS.

*

CONTENTS,

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | 168 to 212 |

*

Printed by Citizen Press, Secunderabad, for the Director,
Government Printing Press, Hyderabad-A P.